ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలు గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో బ్రిటీష్ పరాయి పాలకులు బానిస సంకెళ్ళు విముక్తికై సాగిన వీరోచిత ఉద్యమంలో ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ 23వ సంవత్సరంలోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ వీరుడని కొనియాడారు. అమరులైన విప్లవవీరుల స్ఫూర్తితో సమాజ నిర్మాణం కోసం ఏఐవైఎఫ్ అందరికీ వైద్యం, విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పన కోసం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. 18సంవత్సరాల నుండి యువత యువకులకు జాబ్ ఆర్ జైల్ పనైనా చూపండి-తిండైనా పెట్టండి అనే నినాదంతో ఏఐవైఎఫ్ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు, ఏ.రాము, ఎన్.సాంబశివరాజు, జాన్, వెంకట్, సిద్ధు, ఈశ్వర్, రాజేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల/అరసవల్లి: అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం లోని ఎచ్చెర్ల, కుశలపురం గ్రామాల్లో బుధవారం వినాయక నవరాత్రుల పురస్కరించుకొని సూర శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెలగాలని, అటువంటిప్పుడే క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. ఆధ్యాత్మికతతో మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. ముఖ్యంగా వినాయక చవితి ఉత్సవాలను అందరూ కలిసి ఐక్యంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వినాయకుని భక్తిశ్రద్ధలతో కొలిచిన వారికి అన్ని విఘ్నాలు తొలగుతాయన్నారు. సుమారు 3000 మందికి అన్న ప్రసాదాన్ని అందించారు.

రోటరీక్లబ్ కుట్టుమిషన్ వితరణ

విశాలాంధ్ర-పొందూరు : మహిళా సాధికారత రోటరీ అంతర్జాతీయ సంస్థ యొక్క లక్ష్యాలలో ఒకటని ప్రభావతి జాగృతి ట్రస్ట్, పొందూరు వ్యవస్థాపకులు రోటరియన్ సప్పటి వసంతరావు అన్నారు. రోటరీ అంతర్జాతీయ సంస్థ వైద్య, విద్యా, ఆరోగ్య సంబంధిత అనేక కార్యక్రమాలను, కరోనా వంటి క్లిష్ట సమయాల్లో కూడా ప్రజలకు మేమున్నాము అంటూ సహాయ సహకారాలు అందించడం జరిగింది. అందులో భాగంగా మహిళా సాధికార కొరకు మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిల్స్,ఇతర విద్యాభివృద్ధి సంబంధిత కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుంది. ప్రతి మహిళా ఆరోగ్యంగానూ సంఘములో గౌరవ మర్యాదలతో ఉండాలని లక్ష్యముతో వారి అభివృద్ధికి అనేక కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం ప్రభావతి నిలయం, పొందూరు ఆవరణలో రోటరీ అంతర్జాతీయ సంస్థ సహాయ సహకారముతో ప్రభావతి జాగృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి జీవనోపాధి కలిగించే భాగంగా కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సప్పటి హరికుమారి,సప్పటి అన్నపూర్ణ మరియు కుట్టు మిషన్ లబ్ధిదారులు కందాన నాగమణి, గోరు కాంత, పాతిన ధనలక్ష్మి పాల్గొన్నారు.

30న నూతన ప్రభుత్వ భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : మండలంలోని అల్లుకోల గ్రామంలో రూ. 79.30 లక్షలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి సిద్ధం ఉన్నాయి. రూ. 40 లక్షలు వ్యయంతో సచివాలయం, రూ. 17.50 లక్షలు వ్యయంతో విలేజ్ హెల్త్ సెంటర్, రూ. 21.80 లక్షలు వ్యయంతో రైతు భరోసా కేంద్రాలను శనివారం ఉదయం రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నామని అల్లుకోల సర్పంచ్ ప్రతినిధి, మండల సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయలేదని, వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అల్లుకోల పంచాయితీలో మురికి కాలువలు, సిసి రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అందుకు సహకరించిన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నూతన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ గురువారం ఉదయం పరిశీలించారు. స్థానిక పి ఎస్ ఎన్ ఎం స్కూల్లో కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 263, 264, 265లను ఆయన స్వయంగా పరిశీలించి ఆర్డిఓ, ఎమ్మార్వోలకు తగు సూచనలు ఇచ్చారు. గతంలో ఉన్న నాలుగు పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో మూడు కేంద్రాలను ఓటర్ల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా బూత్ లలో సీలింగ్, పవర్ సప్లై, కిటికీలను, గది వైశాల్యాన్ని కొలతలు వేసి నివేదిక సమర్పించాలన్నారు. అలాగే ఎన్టీఆర్ మున్సిపల్ హై స్కూలు, చౌదరి సత్యనారాయణ కాలనీలో నూతన ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలు పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బి.శాంతి, తహసిల్దార్ ఎన్.వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు ఉన్నారు.

మనోవికాసానికి ఉత్తమ సాహిత్యం అవసరం : ఎస్ఐ సింహాచలం

విశాలాంధ్ర-నరసన్నపేట: ఉత్తమ సాహిత్యం చదవటం ద్వారా మనోవికాసాం సిద్ధిస్తుందని ఎస్.ఐ, వై.సింహాచలం అన్నారు. గురువారం స్థానిక పాతబస్టాండ్ ఆవరణలో విశాలాంధ్ర సంచార పుస్తక విక్రయశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ఠ రచనలతోనే సమాజ వికాసం సాధ్యమవుతోందని, మంచి పుస్తకాలు జిజ్ఞాసను పెంపొందిస్తాయని తెలిపారు. సుదీర్ఘ కాలంగా విశాలాంధ్ర ప్రచురణాలయం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజానీకానికి ఉత్తమ సేవలందిస్తోందని అన్నారు. సామాజిక మార్పును కోరుతూ మంచి సాహిత్యానికి సహకారం అందించి, ఎందరెందరో వర్ధమాన రచయితను విశాలాంధ్ర సంస్థ ప్రోత్సాహించటం అభినందనీయమని ఎస్ఐ, సింహాచలం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, కొన్న శ్రీనివాసరావు, నెయ్యిల నారాయణరావు, కృష్ణమూర్తి, రాము, సాంబశివ, ఎస్.సి మోర్చా అధ్యక్షులు, డి.రాజ్‌కుమార్, విశాలాంధ్ర స్టాల్ నిర్వాహకులు, రవి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల అసెంబ్లీలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్యటన

విశాలాంధ్ర-రణస్థలం : ఎచ్చెర్ల అసెంబ్లీ పరిధిలో రణస్థలం, లావేరు మండలాల్లో బిజెపి జోనల్ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) గురువారం పర్యటించారు. బిజెపి మూడురోజులపాటు నిర్వహించ తలపెట్టిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బూత్ స్వశక్తికరణ కార్యక్రమం రణస్థలంలోగల బిజెపి ఎచ్చెర్ల క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు అధ్యక్షతన, మండల ప్రవాస్ ప్రముఖ్ ఉప్పలపాటి రాజేష్ వర్మ పర్యవేక్షణలో బూత్ స్వశక్తికరణ అభియాన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తపన చౌదరి, జిల్లా అధ్యక్షులు నదుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి తపన చౌదరి మాట్లాడుతూ పార్టీ సంస్థాగతమైన నిర్మాణం పార్టీ బలోపేతానికి దోహద పడుతుందని, దానికి సంబంధించిన అంశాల పట్ల అవగాహన ఉండాలని చెబుతూ పార్టీ నిర్మాణ ప్రక్రియ ను వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేప్పడంతో పాటు స్థానిక సమస్యలపై స్పందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందేలా క్షేత్రస్థాయిలో కృషి జరపాలని, తద్వారా రాబోయే ఎన్నికలను ఎదుర్కొనేలా సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువయ్యేందుకు ఉన్న అవకాశాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయా లబ్ధిదారులకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పదాధికారులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

'బ్లాక్ డే'గా అక్టోబర్-3 లాఖింపూర్ ఖేరి ఘాతుకం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: లాఖింపూర్ ఖేరి ఘాతకం జరిగిన అక్టోబర్ 3వ తేదీన బ్లాక్ డే నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. నగరంలో గల కా.ఎస్ఆర్ దాసరి క్రాంతి భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ 2021 వ సంవత్సరం అక్టోబర్ 3వ తేదీన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరప్రదేశ్ లోని లాఖింపూర్ కేరి లో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులపై జరిగిన మారణకాండకు సూత్రధారి అయిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గము నుండి తొలగించాలనీమరణించిన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని కోరుతూ అక్టోబర్ 3వ తేదీన జిల్లా కేంద్రం మరియు మండల కేంద్రాలలో బ్లాక్ డే నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. రైతుల పోరాట ఫలితంగా వెనక్కి తగ్గిన కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని వారన్నారు. కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలనీ, 4 లేబర్ కోడ్లను ఉపసంహరించాలని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించి 200 రోజులు పని కల్పించాలని, డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తు జరుపుతున్న ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. మోహన్ రావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. ఆదినారాయణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిక్కాల. గోవిందరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పోలాకి .ప్రసాదరావు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సనపల. అన్నాజీ రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, ఏఐ కేకేఎంఎస్ నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఇండియన్ ఆర్మీ కాలింగ్ ప్రభంజనం

- తాజాగా 82 మంది అగ్నిపథ్‌కు ఎంపిక
- ఇప్పటి వరకు 367 మందిని ఆర్మీకి అందజేత
- ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరక్టర్ బి.వి. రమణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లాలో తాను పుట్టినందుకు ఇక్కడి యువతకు అన్ని విధాలుగా శిక్షణ అందించి వారిని ఇండియన్ ఆర్మీకి సైనికులుగా, ఆఫీసర్స్ అందించి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడమే తన ఆశ, ఆశ యమని ఇండియన్ ఆర్మీ కాలింగ్ డైరెక్టర్ బి.వి రమణ అన్నారు. నగరంలోని బ్యాంకర్స్ కాలనీలోని ఇండియన్ ఆర్మీ కాలింగ్ సెంటర్ లో బుధవారం డైరక్టర్ రమణ విలేకరుల సమావేశం నిర్వహించి. మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా విడుదలైన అగ్నిపథ్ రిక్రూట్ మెంట్ ఫలితాల్లో 82మంది అగ్నివీరులను భారత సైన్యానికి అందించామని డైరెక్టర్ బివి రమణ నాలుగు తెలిపారు. భారత దేశ రక్షణ కోసం సైన్యంలో చేరాలనే ఆసక్తి కలిగిన యువతకు గడిచిన సంవత్సరాల్లో కూడిన విద్యా చే సైనిక సాయుధ దళాల్లో ఎంపికకు కృషి చేస్తున్నామని తెలిపారు. సరైన ప్రణాళికలతో క్రమశిక్షణతో కూడిన శారీరక శిక్షణ, మానసిక ఒత్తిడిని నివారించే దిశగా యోగా తరగతులు ఇండియన్ ఆర్మీ కాలింగ్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి ఉన్నత అధికారులతో, రిటైర్డ్ ఆర్మీ అధికారులతో మోటివేషనల్ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భారత రక్షణ దళాల స్థిరత్వంతోనే దేశం అభివృద్ధి పథంలో ఉంటుందని 367 మందికి పైగా సైనికులను దేశానికి సైన్యానికి అందించామని ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ డైరెక్టర్ సగర్వంగా తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతం అధికారుల సహకారంతో జవాన్లుతో పాటూ ఆఫీసర్ కేడర్ ఉద్యోగాలకు వెళ్లే విధంగా ఉన్నత ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. దేశభక్తితో, మాతృభూమిపై ఆకాంక్షతో నిస్వార్థ సేవలు అందిస్తున్న సంస్థగా ఎన్నో ప్రశంసలు, ప్రతిభా అవార్డుల, అభినందనలు, ఉత్తమ సేవా పురస్కారాలు ఐఎసి సంస్థ కు అందాయని తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ కు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీకాకుళం నుండి ఎంపికైన ఎన్డీఏ ఆఫీసర్ మునికోటి కమలసుహసన్ ఐఎసి లైబ్రరీకు ఆఫీసర్ కేడర్ ఉద్యోగాలకు అవసరమయ్యే 120 పుస్తకాలను అందించారని చెప్పారు. చాలా మంది అభ్యర్థులు సెలక్షన్ పక్రియ లో అన్ని విభాగాల్లో ఉత్తీర్ణత సాధించినప్పటికీ మెరిట్ జాబితాలో చాలా మంది అభ్యర్థులు పదో తరగతి, ఇంట ర్మీడియేట్ మార్కులు ఆధారంగా ఉన్న ప్రక్రియలో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై యువత సరైన సమయంలో సరైన అవగాహనతో చదివితేనే తరివిధ దళాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రిటైర్డ్ హవాల్దార్ నాయక్ సుబేదార్, విశ్వనాథన్ కొల్లి, హవలదార్ దుంగ వాసుదేవరావు తెలిపారు.

పోరాటాల సూరీడు భగత్‌సింగ్

గాంధీ మందిరంలో జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భారత స్వాతంత్ర్య పోరాటంలు ఉవ్వెత్తున ఎగిసిన పోరాటాలు సూరీడుగా భగత్సింగ్ నిలుస్తారని వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగత్సింగ్ 116వ జయంతి నగరంలో గల గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో గురువారం జరిగింది. విగ్రహదాతలు నేమాని వేదవతి, దేవీ శ్యామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులతో పాటు అతిథి, ఎనికె కో-ఆర్డినేటర్ కె. ఉజ్వల్, గాంధీ మందిరం ప్రతినిధులు భగత్సింగ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే దేశభక్తిని గుండెల నిండా నింపుకున్న భగత్సింగ్ బ్రిటిష్ దురాగాతాలను ఎదుర్కోవడం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ప్రశ్నించే తత్వంతో పాటు అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని భగత్సింగ్ ప్రపంచానికి అందించారన్నారు. గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు వావిలపల్లి జగన్నాథంనాయుడు, ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి మాట్లాడుతూ భరతమాత సేవలో ఉరికంబాన్ని ఆనందంగా ఎక్కిన ధీశాలి భగత్సింగ్ అన్నారు. దేశం యావత్తూ భగత్సింగ్ పోరాట స్ఫూర్తిని, త్యాగనిరతిని నేటికీ స్మరించుకుంటున్నామంటే ఆయన గొప్పతనం విశిష్టమైనదన్నారు. అనంతరం అవధాన పండితులు పైడి హరనాథరావు భగత్సింగ్ గొప్పతనాన్ని గేయంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిర ప్రతినిధుల బృందం డాక్టర్ బాదాన దేవభూషణ్, పందిరి అప్పారావు, మెట్ట అనంతం భట్లు, నక్క శంకరరావు, పొన్నాడ రవికుమార్, శ్రీనివాసరావు, కొమ్ము రమణమూర్తి, అప్పలనాయుడు తదితరులున్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ ఆధ్వర్యంలో సీఎంకు ఆర్ అండ్ ఆర్ కమిటీ వినతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ కమిటి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి మూలపేట పో ర్టు నిర్మాణం కొరకు త్యాగ మూర్తులుగా నిలిచిన నిర్వాసిత గ్రామ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం కేటాయించిన మూలపేట పోర్టు నిర్వాహితులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉప్పు నీరు పడిన కారణంగా, తాగుటకు ఉపయోగ పడదని ప్రత్యామ్నాయం కల్పించాలని, మూలపేట, విష్ణుచక్రం నిర్వాహిత గ్రామాల నుండి 18 మందికి వివిధ కారణాలు వలన ఇప్పటి వరకు పిడిఎఫ్ ప్యాకేజ్ నష్టపరిహారం అందలేదని, తక్షణమే అందజేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల వయస్సు గల యువతకు స్పెషల్ పిడిఎఫ్ ప్యాకేజ్ 5 లక్షల వరకు ఇప్పించాలని, ముఖ్యమంత్రి పోర్టు శంకుస్థాపన చేసిన తేదీ లేదా భూసేకరణ ఒప్పుకున్న తేదీ ప్రకారం ఇవ్వాలని, పోర్టు నిర్మాణం అయ్యాక ప్రతి రేషన్ కార్డుకు ఒక శాశ్వత ఉద్యోగం ఇస్తామని అధికార హామీ నెరవేర్చాలని పేర్కొన్నారు. ప్రతి నిర్వాహిత కుటుంబానికి శాశ్వత ఉద్యోగం కొరకు ఉద్యోగ అవకాశం కోసం ఎంప్లాయిమెంట్-ఆర్ నెంబర్ కలిగిన కార్డును ఇప్పించాలని, గ్రామకంతం భూములకు సర్వే జరిపించి అనుభవంలో ఉన్న నిర్వాహితులకు, ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం అందించాలని కోరారు. నిర్మాహితుల గృహ నిర్మాణం వ్యయం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయాలని, విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని, ఈమేరకు సిఎంను కలిసిన ఆర్ అండ్ ఆర్ కమిటీ సభ్యులులో జీరు. బుకింగ్ దొర(శివ రెడ్డి) కోత. దాలయ్య, దారపు. అప్పలరెడ్డి, జీరు. శ్యామసుందరరావు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

పార్లమెంట్ పార్టీ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో టీడీపీ నిరసన

విశాలాంధ్ర-అరసవల్లి : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ నందు నియోజకవర్గం పార్లమెంట్ పార్టీ సాంస్కృతిక విభాగం గుత్తు చిన్నారావు ఆధ్వర్యంలో 16వ రోజు రిలే నిరహార దీక్షా కార్యక్రమంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, శ్రీకాకుళం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కార్యదర్శులు, చంద్రబాబునాయుడు పైన, లోకేష్ పైన అక్రమ కేసులు పెట్టి గ్లోబల్ ప్రసారం పూనుకున్న ప్రస్తుత పాలక ప్రభుత్వం పై మనం అందరం కలిసికట్టుగా ప్రజా అభిప్రాయం తో కలిసి ఉద్యమంచాలన్నారు. ఆరకంగా ముందుకెళ్ల దానికి ఈరోజు నిరసన కార్యక్రమంలో బుర్రకథ రూపంలో గ్లోబల్స్ ప్రచారం చేస్తున్న వారిపై వాస్తవాలతో కూడిన ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్న మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. చరిత్ర ఒకసారి చూసుకుంటే ప్రపంచంలో నియంత పరిపాలనందించిన హిట్లర్ ప్రపంచాన్ని జయించడం కోసం వేల మంది ప్రజానీకాన్ని మారణ హోమం ఒక వైపు చేస్తు మరొకవైపు తమ జాతి కోసమే చేస్తున్నట్లు గోబుల్స్ ప్రచారం చేసేటట్లు, ప్రస్తుతం మన రాష్ట్రంలో కూడా అదే విధానంతో ప్రజలను నమ్మించదానికి అవినీతి పరులు, నీతిపరుల మీద అక్రమ కేసులు బనాయిస్తూ తిరిగి వారు చెబుతున్నదే నిజాలు అన్నట్లు ప్రచారానికి పూను కోవడం దాన్ని మనం అందరం ముక్తకంఠంతో ప్రజా అభిప్రాయం తో తిరుగుబాటు చేసి వాస్తవాలను ప్రజలకు చేరేటట్లు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనేక వేల కోట్లు క్విడ్ ప్రో కో ద్వారా ఆర్జించిన వారు ఈరోజు నీతిమంతులుగా చలామణి అవటం కోసం ప్రయత్నిస్తున్నారని దాని వల్ల వారికి తాత్కాలిక ఆనందమే తప్ప శాశ్వత ఆనందం ఉండదని నిరంకుసత్వ, నియంత పాలనకు ఏ రోజు మంచి జరగలేదని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, సింతు సుధాకర్, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, జామి భీమశంకర్, పీఎంజె బాబు, డా. కరగాన భాస్కర్, రాజేష్ రెడ్డి, లొట్టి సూరిబాబు, కె.రాంబాబు, బుక్కా యుగంధర్, గుంపా శివ ప్రసాద్, కవ్వాడి సుశీల, వివిధ కార్యవర్గ సభ్యులు, టీడీపీ సీనయర్ నాయకులు యువత, మహిళలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు

- బాబు అరెస్టుకు న్యాయవాదుల సంఘీభావం
- జగన్ రెడ్డి వి కుట్ర రాజకీయాలు... టిడిపి జిల్లా అధ్యక్షుడు రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి జగన్మోహన్ రెడ్డి తూట్లు పొడుస్తూ ఫ్యాక్షనిజంతో తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజా స్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని, అంతే కాకుండా రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ విమర్శించారు. గురువారం మేము సైతం బాబు కోసం అంటూ ఆముదాలవలస న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్య క్షురాలు కణితి విజయలక్ష్మి బాయి ఆధ్వర్యంలో న్యాయ వాదులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్ రెడ్డి పాలన ఉందని క్యాబినెట్ ఆమోదాన్ని శాసనసభ తీర్మానాన్ని కాదని చంద్రబాబుని ముద్దాయిని చేసి అరెస్టు చేశా రని, ఈ తీర్మానాన్ని అమలు చేసిన 175 మంది మంత్రులు ఎమ్మెల్యేలు తోపాటు నా ప్రభుత్వం అంటూ సమావేశాన్ని కొనసాగించిన గవర్నర్ కూడా జగన్ భాషలో నింది తులేనని,అదే రాజారెడ్డి రాజ్యాంగం అని అన్నారు. టిడిపికి జనాదరణ చూసి ఓర్వలేక రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని అన్నారు. శవ రాజకీయాల ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర కి శని లా దాపురించారని, తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పీఠం కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా న్యాయవాదులు ఆర్ఎంపీ, డాక్టర్లు సంఘీ భావం తెలిపారు. గురువారం ర్యాలీలో పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్‌కి స్కీమ్‌కి తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం అతలాకుతలం అవుతుందన్నారు. ఎటువంటి సాక్ష్యాలు లేకుండా కక్ష సాధించేందుకే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ చేశారు అని ఆరోపించారు. ఎప్పటి కైనా ధర్మమే గెలుస్తుందన తెల్లని కాగితంలా చంద్రబాబు నాయుడు విడుదల ఖాయ మన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు ను మేధావులు సైతం ఖండించడం హర్షణీయం. ప్రశ్నించే గొంతును నొక్కడానికి ఈ అక్రమ అరెస్టలని అన్నారు. ఈ అక్రమ అరెస్టులకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భయపడేది లేదని తెలిపారు. ముందుగా న్యాయవాదులు చంద్రబాబు అక్రమ అరెస్టుపై వారి అభిప్రాయాలను వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు న్యాయవాదులు, వైద్యులు దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యులు చాపర సుధాకర్, బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి, న్యాయవాదులు తమ్మినేని అన్న నాయుడు, పైడి వరాహ నరసింహులు, బొడ్డేపల్లి మోహన్ రావు, తమ్మినేని గీత, కూన రాజ్యలక్ష్మి కోరుకొండ వెంకట రమణ, అన్నెపు సత్యం, కూన రమణ, జ్యోతిరావు, మొదలవలస రమేష్, అన్నేపు భాస్కర్ రావు, బోనెల అప్పారావు, కోట రాము తదితరులు పాల్గొన్నారు.

సేవే మా లక్ష్యం, సేవే మా ధ్యేయం

విశాలాంధ్ర-కవిటి : సేవే మా లక్ష్యం, సేవే మా ధ్యేయం అంటూ సేవలందిస్తున్నారు మండలంలోని పలు సేవా సంఘం సభ్యులు. ఈ మేరకు గురువారం మండలంలో నెలవంక గ్రామంలో గత రెండు నెలల కిందట పీత బైరమ్మ, సింహాద్రి యొక్క ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధం అయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పలు సేవా ఫౌండేషన్, సంఘాల వారు ముందుకు వచ్చి ఆ బాధ్యతలకు ఈరోజు అండగా నిలిచారు. అలాగే హెల్పింగ్ హాండ్స్ సహకారంతో రేకులు, గ్రామస్తులు పలు ఫౌండేషన్ వారు సంఘాలవారు ఆ కుటుంబానికి ఒక మంచి ఇల్లు నిర్మించి ఇవ్వడానికి కంకణం కట్టారు. అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులు సంతోషించి సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీపీఎస్‌కు వ్యతిరేకంగా ఒంటికాలిపై నిరసన

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పెన్షన్స్ స్కీంకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన కవిటిలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టిన వారంలోపే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీం పునరుద్దిస్తామని వాగ్దానం చేశారని కానీ అది అమలు చేయకుండా, ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షన్ హక్కును కాలరాసే విధంగా జిపిఎస్ ను ప్రవేశ పెట్టడం న్యాయం కాదని నినాదించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

విశాలాంధ్ర-పలాస : మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా గురువారం ముస్లింల పర్వదినమైన ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలను పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో గల ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గలో గల జమా మసీదు నుంచి పలాస మూడురోడ్ల జంక్షన్ వరకు ముస్లిం సోదరులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జీవితం ప్రేమ, సౌభ్రాతృత్వం, ధర్మంతో కూడుకున్నాదని, మహ్మద్ ప్రవక్త దయ, కరుణ, బోధనలు ఈ రోజు అందరికీ గుర్తు చేస్తుందని అన్నారు. ప్రజల్లో శాంతి కలిగించాలని కోరారు.

అనాథ కుటుంబాన్ని అదుకున్న సర్పంచ్ యార్లంకి

విశాలాంధ్ర-కొత్తూరు : తమ గ్రామంలో పేదరికంలోనున్న ఆనాథ మహిళ చనిపోతే ఆమె దహన సంస్కారానికి అయ్యే ఖర్చులకు గాను ఆ గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ యార్లంకి ధర్మారావు తన వ్యక్తిగత సాయం కింద అయిదు వేల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. గురువారం మెట్టూరు బిట్-2 వంశధార.ప్రాజెక్ట్ నిర్వాసిత పాదలి గ్రామంలో లింగాల లోకమ్మ అనే.మహిళ మృతి చెందింది. ఆ కుటుంబం పరిస్తితి తెలుసుకున్న సర్పంచ్ యార్లంకి ఆ కుటుంబాన్ని కలిసి ఓదార్చి తన వ్యక్తిగత సాయాన్ని అందజేశారు. గ్రామ పెద్ద ముందుకు రావడంతో కొందరు గ్రామస్తులు తలో కొంత వేసుకొని మరో అయిదు వేల రూపాయిలను ఆ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు.

రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్స్ షిప్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పురుషోత్తపురం ఏ.పి మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్స్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఉప్పాడ లికిత్‌సాయి, కె.చైతన్యలు ఎంపిక య్యారు. టాప్ 5 జాబితా ఎంపిక జరుపగా వీరిద్దరూ టాప్ 2లో నిలిచారు. లికిత్ తండ్రి కామేశ్వరరావు ఎం ఈ ఓ కార్యాలయంలో డేటా ఆపరేటర్‌గా, తల్లి నీరజ ధర్మపురం సచివాల యంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ ర్తిస్తున్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ తదితర అధ్యాపక బృందం అభినందించారు. పాఠశాల కీర్తిని ఇనుమడింపజేసేలా రాష్ట్రస్థాయిలో సత్తా చాటి ఉత్తమ స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు.

దొంగోడికి బెయిలు... మంచోడికి జైలు

అన్యాయమ రాజ్యమేలుతొందంటున్న వెలమకుల నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వచ్చిలవిడిగా ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ పదేళ్ళుగా బెయిలుపై తిరుగుతున్నాడని, ఏతప్పు చేయని చంద్రబాబునాయుడు అన్యాయంగా జైలులో మగ్గుతున్నారని టెక్కలి నియోజకవర్గ పోలినాటి వెలమకుల నాయకులు కింజరాపు హరివం ప్రసాద్, తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మిలు అవేదన వ్యక్తం చేశారు. గురు వారం కోటబొమ్మాళి టీడీపీ కార్యాలయం ఎదుట మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్షలో టెక్కలి నియోజకవర్గ పోలినాటి వెలమ సామాజిక వర్గం పాల్గొని చంద్రబాబుకు మద్దతిగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కఛాన్స్ పేరుతో జగన్మోహన్‌రెడ్డికి ఓటేసి తప్పు చేశామని రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం పశ్చాత్తాపానికి గురవుతున్నార న్నారు. జగన్ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రానికి రెట్టింపు నష్టం జరిగిందన్నారు. ఒక్క అవకాశం అంటూ జగన్ మాయమాటలు నమ్మి మన భవిష్యత్తుకు మనమే సమాధి కట్టుకున్నామని వారు ఆందోళన చెందారు. జగన్‌రెడ్డిని చిత్తుగా ఓడించ దం ద్వారా జరిగిన తప్పిదాన్ని సరిచేసు కోవడంతోపాటు రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌ను తరిమికొట్టడానికి బలమైన తెలివైన తీర్పు ఇవ్వాలని ప్రజానీకానికి వారు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాభిమానం, ఆదరణ తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం ఆకారణంగా అయన్ను నైపుణ్యాభివృద్ధి సంస్థలో తప్పుడు కేసు నమోదు చేసి జైలు పాలు చేసిందన్నారు. రాజకీయ దురుద్దేశంతో జగన్ మరలా ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌నెట్‌లో అవినీతి జరిగిందని కుట్రలకు తెం రేపుతున్నాడన్నారు. ఒక్క ఎకరాభూమి సేకరించని, మీటర్‌రోడ్డు వేయని ఇన్నర్ రింగు రోడ్డులో వందల కోట్ల కుంభకోణం ఎలా జరుగు తుందని ఆయన ప్రశ్నించారు. ఫైబర్‌నెట్‌తో మారు మూల ప్రాంత ప్రజలకు తక్కువ ధరతో ఇంటర్నెట్ సదుపాయం కల్పించడమేనా చంద్రబాబు చేసిన తప్పుఅని కింజరాపు హరివరప్రసాద్ నిలదీశారు. అనంతరం మెయిన్‌రోడ్డుపై వెలమ కులస్థులంతా మానవహారం నిర్వహించి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, పోలినాటి వెలమ కులస్థులు గొండు లక్ష్మణరావు, మెండ అప్పారావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీఅధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షరాలు మెండ దామయంతి, రెడ్డి అప్పన్న, బాదాన రవణమ్మ, టీడీపీ నాయకులు నంబాళ్ళ శ్రీనివాస్, దేవాది సింహాద్రి, హనుమంతు అప్పలరాజు, మోడి రామచంద్రరావు, నియోజక వర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దివంగత నేత అప్పయ్యదొర ఆశయాలు కొనసాగిస్తాం

హనుమంతు విజయకుమార్ దొర (చిట్టి)

విశాలాంధ్ర-పలాస : తన తండ్రి దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు హనుమంతు అప్పయ్యదొర ఆశయాలను కొనసాగించేందుకు రాజకీయాల్లో పునఃప్రవేశం చేస్తున్నానని, ఆయన అభిమానులు ఆదరించాలని అప్పయ్యదొర కుమారుడు హనుమంతు విజయకుమార్ దొర (చిట్టి) అన్నారు. గురువారం పద్మనాభపురం శివాల యం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి అప్పయ్యదొర తెలుగుదేశం పార్టీలో ఎం.పిగా, కాంగ్రెస్ పార్టీలో టెక్కలి ఎమ్మెల్యేగా విజయం సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన రాజకీయ జీవితంలో అవినీతికి చోటు లేదని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేశారని, ఆయనకు కుమారుడుగా పుట్టడం తన అదృష్ట మన్నారు. కాంగ్రెస్ పాలనలో పదేళ్లుగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహించా నని, తానేమిటో ఈ ప్రాంత ప్రజలకు తెలుసు నన్నారు. తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలన్ని తాను చూసుకున్నానన్నారు. గత ఆరేళ్లుగా ఆరోగ్యం సహ కరించకపోవడంతో ప్రజలతో మమేకం కాలేక పోయానని, ప్రస్తుతం ఆరోగ్యం కుదుట పడడంతో రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు ముందుకు వస్తున్నానని, మునుపటిలాగే దొర అభిమానులు సహకరించాలని కోరారు. అప్పయ్య దొర వారసుల రాజకీయాలు సమాప్తమని, ఈ మధ్యకాలంలో చాలామంది అభిమానులు అనుకో వడం తన దృష్టికి వచ్చిందని, రాజకీయాల్లోకి రావాలని దొర అభిమానులు కోరడం తో తాను ఆలోచించి రాజకీయాల్లో చురుకుగా పాల్గొ నేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన తండ్రి రాజకీయాల్లో కార్యకర్తల అభిమానం మాత్రమే పొందారని, ఎటువంటి అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. తాను రాజకీ యాల్లోకి వచ్చినా ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో ఇంకా నిర్ణయించలేదని, తన అవసరం ఏ పార్టీకి ఉందో వారి పిలుపు మేరకు తమ సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. త్వరలో అప్పయ్య దొర సొంత మండలాలైన నందిగాం, పలాస మండ లాల్లో తన అనుచరులతో పర్యటించి అభిమాను లను కలిసి రాజకీయంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సిర్ల రవిచంద్ర (బుజ్జి), బుదిరెడ్డి శ్రీనివాస్, చిత్రాడ ప్రవీణ్, టి.శ్రీను, అఖిలేష్, చిన్నారి, బి.జన, గుంట ధర్మారావు, ప్రకాష్, రాజు, ఈశ్వరరావు, సీమల రమేష్, కైలాస్, తులసిదాస్, మధు, నారాయణ, చిరంజీవి, శ్రీనివాస్, రాజు, సోమేష్, కూర్మారావు, చిన్నబాబు, చంటి, మూర్తి, వెంకట్, మాధవరావు, రాము, శ్రీను, హుసేన్, ఫకీర్‌లు పాల్గొన్నారు.

ఆదివాసీలకు అన్యాయం చేయవద్దు

బోయ, వాల్మీకి కులాలను ఎస్టీలో చేర్చవద్దు

విశాలాంధ్ర-పలాస : బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో రెండోసారి తీర్మానం చేయడం ఆదివాసీలకు చీకటి రోజని, వారికి అన్యాయం చేయవద్దని ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు అన్నారు. గురువారం కాశీబుగ్గలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. ఆ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు తమ రాజకీయ భవిష్యత్ కోసం ఆయా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనివలన గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడం దారుణమన్నారు. ఇలాగే కొనసాగితే గిరిజన సంస్కృతి సంప్రదాయలు ఉన్న ఆదివాసీల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని దీనిని ఆదివాసీలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో గిరిజనులు పూర్తిస్థాయిలో వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలుపునకు కృషి చేసిందని, నేడు గిరిజనులకు వైసీపీ ప్రభుత్వం వెన్నుపోటు పోడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో వైసీపీ పార్టీకి ఎన్నికల్లో ఓట్లుతో బుద్ది చెప్పడం జరుగుతుంద న్నారు. తెలుగుదేశం పాలనలో అసెంబ్లీలో ఒక సారి తీర్మాణం చేస్తే వైసీపీ ప్రభుత్వంలో రెండుసార్లు తీర్మాణం చేయడం దారుణమని గిరిజనులకు అన్యాయం చేయవద్దని అన్నారు. పలాస నియోజకవర్గానికి సంబంధించి అత్యధిక శాతం గిరిజనులున్నారని, ప్రస్తుత రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఈ విషయమై చొరవ చూపి ఆదివాసీలకు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆదివాసీల జెఎసి అధ్యక్షులు సవర రాంబాబు, పలాస నియోజకవర్గ ఆదివాసీల అధ్యక్షులు పెద్దింటి ఈశ్వరరావు, సభ్యులు మోహనరావులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి ఇంటిపై దాడి

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ శ్రీనివాస నగర్ లో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు యవ్వారి మోహనరావు ఇంటిపై బుధవారం అర్ధరాత్రి సమయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు దాడికి దిగారు. ఆయన ప్రమాదం పసిగట్టి ఇంటినుంచి బయటకు రాకపోగా కిటికీ అద్దాలు పగలగొట్టారు. ఆయన కుటుంబం ఇంటిలోనే బిక్కు బిక్కు మంటు కాలం గడిపారు. వారు వెళ్లిపోయిన అనంతరం టీడీపీ నాయకులకు మోహన్ సమాచారం ఇవ్వడం తో వారంతా ఇంటికి చేరుకొని జరిగిన సంఘటన అడిగి తెలుసుకొన్నారు. గురువారం బాధితుడుతో కలసి కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మోహనరావు టిడిపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తు రెండు రోజుల క్రితం కళింగ సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహారదీక్షల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొంతమంది స్థానిక సీనియర్ నాయకులను విమర్శలు చేసారు.దీనికి నిరసన గా బుధవారం రాత్రి 11గంటల సమయంలో కొంతమంది ఆయన ఇంటి వద్దకు వెళ్లారు. అరగంట పాటు ఇంటిచుట్టు తిరుగుతూ బయటకు రావాలని పట్టుబట్టారు. ఈ పరిణామంతో మోహన్ ఇంటి నుంచి బయటకు రాకుండా తలుపులు వేసుకొని ఉండి పోయారు. లేకుంటే తనపై దాడి కూడా జరిగి ఉండేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసారు. నిరాహారదీక్షలో సీనియర్ దివంగత నాయకులతో పాటు ఓవ్యక్తిని ఉద్దేశించి కించపరిచినట్లు మాట్లాడారని దాడి చేసిన వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దాడి జరిగినట్లు స్పష్టమవుతోంది. గతంలో తనపై వ్యక్తిగత దూషణలకు దిగడంతోనే ఆ విధంగా మాట్లాడాల్సి వచ్చిందని మోహనరావు వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా దాడి జరిగిన సంఘ టనపై టీడీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. భావ స్వేచ్ఛ లేకుండా అధికార పార్టీ నాయకులు హరిసున్నారని, విమర్శిస్తే దాడులకు దిగడం సరైన విధానం కాదని స్పష్టం చేసారు. వైకాపా నాయకులు తమ నాయకులపై చేస్తున్న విమర్శలకు తాము ప్రతిచర్యకు దిగితే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించ కోవాలని హితవు పలికారు. ఈ మేరకు బాధితుడు మోహనరావుతో కలసి కాశీబుగ్గ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. తనకు న్యాయం చేయాలని, తన ఇంటికి రక్షణ కల్పించాలని పోలీసులకు బాధితుడు కోరారు. ఈ మేరకు పోలీసులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోహనరావుకు టిడిపి సీనియర్ నాయకులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి లొడగల కామేశ్ యాదవ్ , జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు, పీరుకట్ల విఠల్రావు, గురిటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, కార్యదర్శి సప్ప నవీన్, జోగ మల్లి, దాసునాయుడు పాల్గొన్నారు.

అక్టోబర్ 2 నుంచి జీ తెలుగులో 'సీతే రాముడి కట్నం'

విశాలాంధ్ర-శ్రీకాకుళం : అక్టోబర్ 2వ తేదీ నుంచి జీ తెలుగు చానల్‌లో సేతే రాముడి కట్నం అనే నూతన ధారావాహిక ప్రారంభించనున్నట్లు ఆ ఛానల్ ప్రతినిధి వెల్లడించారు. నిరాడంబరత, నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ ఈ సీరియల్ కథ తిరుగుతుందన్నారు. సీత ఫ్యాషన్‌పై అభిరుచి కలిగి, మంచి నైపుణ్యం గల టైలర్‌గా పనిచేస్తుందన్నారు. నిజాయితీపరుడైన రామ్ పోలీస్ కావాలని కలలు కంటూ తన తల్లి ఆదేశం మేరకు తమ కుటుంబపరమైన వ్యాపారాన్ని చూసుకుంటూ ఉంటాడన్నారు. మహాలక్ష్మి కి (రామ్ తల్లి) అందానికే ప్రాధాన్యతిస్తూ, అందమైన అమ్మాయిని ఇచ్చి కొడుక్కి పెళ్లి చేయాలని ఆశపడుతుందన్నారు. అందంగాలేని దేన్నైనా ద్వేషించే మహాలక్ష్మి తనకు ఎ నచ్చని సీతను కోడలుగా పొందుతుందన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 కు ప్రసారం కానుందన్నారు. సీరియల్లో సీతగా వైష్ణవి, రామ్ గా సమీర్ నటిస్తున్నారని, మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించగా, సీత తండ్రి శివకృష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారని, సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయని చెప్పారు.

డిప్యూటీ కలెక్టర్ తల్లిదండ్రులను సన్మానించిన డిఎస్పీ వాసుదేవరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మారుమూల గ్రామమైన ఆకాశలకవరం గ్రామానికి చెందిన పరుపటి సువర్ణ డిప్యూటీ కలెక్టర్ గా గ్రూప్స్ లో ర్యాంకు సాదించటంతో, ఆమె తల్లిదండ్రులు పరుపటి.ధర్మారావు చంద్రకళకు డీఎస్పీ (దిశ) సుగ్గ వాసుదేవరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా కే కాకుండా, గ్రామానికి పేరు సంపాదించిన సువర్ణ ఇంకా ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షారు. సువర్ణ తల్లిదండ్రులు తో పాటు, అదే పంచాయతీ సుగ్గువానిపేట గ్రామానికి కి చెందిన పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న డిఎస్పి ఎస్ వాసుదేవ రావును మర్యాదపూర్వకంగా కలుసారు. డీఎస్పీ వాసుదేవ రావు కాసేపు సువర్ణ తల్లిదండ్రులు తో ముచ్చటిస్తూ, ఒక మంచి బిడ్డను కని, పెంచి, చదివించిన మీరు ధన్యులు అని, అటువంటి బిడ్డ మీ గర్భంలో జన్మించటం పూర్వ జన్మ సుకృతం అని కొనియాడారు. ఎంతో శ్రమ పడి చదివి, మంచి ర్యాంకు సాధించిన సువర్ణ ప్రజలకు మంచి సేవలు అందించి, ప్రజలు అభినందనలు పొందాలని డి.ఎస్.పి వాసుదేవరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకళ పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా వైఎస్ఆర్ బీమా

విశాలాంధ్ర-కవిటి: మత్స్యకారులకు అండగా మత్స్యకార వైఎస్ఆర్ బీమా పథకం నిలుస్తుందని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు గురువారం పెద్ద కర్రివానిపాలెం గ్రామంలో మత్స్యకార వైస్సార్ భీమా పథకం కింద అయిదు లక్షలు రూపాయలు కర్రీ కృష్ణారావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కడియాల ప్రకాష్ మాట్లాడుతూ పెద్ద కర్రీవాని పాలెం గ్రామానికి చెందిన కర్రీ కృష్ణారావు కర్ణాటక రాష్ట్రం మంగుళూరు సమీపంలో సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడు కృష్ణారావుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంలు ఉమ్మడిగా మత్స్యకారులకు అందజేస్తున్న మత్స్యకార వైస్సార్ భీమా 10 లక్షల రూపాయల కు గాను 5 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన మొత్తం నామని ఖాతాలో త్వరలో జమ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, వైస్ ఏఎంసి వై నీలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, సొసైటీ ప్రెసిడెంట్ దశ షణ్ముఖ రావు, ఎంపీటీసీ సభ్యులు రామయ్య, వైసిపి నాయకులు ఎస్వి ప్రవీణ్, ధనుజయం, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయలో రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా శ్రీకాకుళం లోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో రీజనల్ టెక్నికల్ ఆఫీసర్ హేమసుందర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంలో రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం మూడవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ప్రకృతి వ్యవసాయంలో పూర్తిగా రైతు శాస్త్రవేత్తలుగా మార్చే దిశగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో సిబ్బంది క్షేత్రస్థాయిలో కావలసిన సాంకేతికత నైపుణ్యాన్ని పెంపొందించుకొని దానిని రైతులకు అందిస్తూ వారి యొక్క పంటల సరళిని మార్చే దిశగా కృషి చేయాలన్నారు. అలాగే రైతులకు ఆదాయం వచ్చేలా పంటలను సాగు చేసే విధానాలను తెలియజేశామని తెలిపారు. ఎక్కడ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ కూడా రైతులతో నిత్యం ఆదాయం వచ్చేలా ఏ.టీ.ఎం మోడల్ ను చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్టేట్ థిమాటిక్ పాయింట్ పర్సన్ సనత్, డి.పి.పి చంద్రబాను, యన్.యఫ్.ఎ గోవింద్ రెడ్డి మరియు మార్కెటింగ్ యం.టి శోభన్ పాల్గొన్నారు.

పోరాటస్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజలను చైతన్యవంతులు చేసే క్రమంలో భగత్ సింగ్ చూపించిన పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలని జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు అన్నారు. భగత్ సింగ్ జయంతోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండలంలో గల జలకలింగు పురం గ్రామంలో భగత్ సింగ్ జయంతోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భారత స్వాతంత్ర్యోద్యమనికై పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో భగత్ సింగ్ ఒకరన్నారు. ఆయన అప్పట్లో హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరని, ఇప్పటి పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారన్నరు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ అందరి మద్దతు కూడగట్టుకున్నారని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపత్ రాయ్ హత్య నేపథ్యంలో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు భగత్ సింగ్ ను ఉరితీశారాన్నరు. భారత దేశ స్వాతంత్ర్యసిద్ధికై పోరాడేలా భారత యువత ప్రేరేపితలయ్యేలా కృషి చేశారన్నారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనచేసి ఆయన పోరాట అంశాలు గూర్చి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు తోపాటు సర్పంచ్ ప్రతినిధి రవ్వల గణపతిరావు, యువజన సంఘం అధ్యక్షుడు మజ్జి సతీష్ కుమార్, బోల్ల సింహాచలం, కొల్లి వాసుదేవరావు, రాణా జనార్ధనరావు, గేదెల రవి, రాణా చంద్రరావు, జొన్న చంటి, నడిమింటి సాయి కుమార్, పలువురు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

16వ రోజుకు చేరిన టీడీపీ నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పలాస : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నిరసిస్తూ పలాసలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష గురువారం 16వ రోజుకు చేరుకుంది. దీక్ష శిబిరాన్ని తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ చెక్కుచెదరకుండా ఉండడానికి కారణం చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధే అని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రెండేళ్లకే ప్రజలు వ్యతిరేకించి ఆందోళన చేస్తున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు పార్టీ శ్రేణులు కష్టపడాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆయనను జైల్లో పెట్టించారని ఆరోపించారు. స్కిల్ డవలప్‌మెంట్ అంటే ఏమిటో జగన్మోహనరెడ్డికి తెలియదని, ఆయన కుటుంబం కిల్లర్ కుటుంబమని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, రాష్ట్ర ఉపాధ్యక్షులు శశిభూషణ్, నియోజకవర్గ అధ్యక్షులు బత్తిలి తారక్, తెలుగు యువత అధ్యక్షులు నవీన్‌లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన గణపతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించిన వినాయకచవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం సుమారు 3వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో కలిసి వినాయక చవితి మహోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలందరిపై ఉండాలన్నారు. అనంతరం ట్రాక్టర్ పై వినాయకుని ఉంచి ప్రత్యేకంగా అలంకరించి మేళాతాళాలు, డిస్కోబాణా సంచామోతలతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామానికి దక్షణాన ఉన్న కోనేరులో నిమజ్జనం చేశారు. అలాగే వరసిద్ధి వినాయక నవరాత్రులు సందర్భంగా నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్, డాన్స్‌బేబి డాన్స్ పోటీలలతో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ అప్పలస్వామి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెండ తిరుపతిరావు, నేతింటి వెంకటరావు, పొందూరు రాము, మెండ వెంకటరావు, రామ్మూర్తి, నేతింటి బుజ్జి, యూత్ సభ్యులు, తోట వీరన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు జైలే దిక్కు: ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : అవినీతి సామ్రాజ్యంలో మునిగి తేలిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతి బట్టబయలు అయ్యిందని అందుకే సిబిఐ చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపించారని ఇక చంద్రబాబుకు జైలే దిక్కని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తిలారు, నారాయణవలస తదితర పంచాయతీలలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని లబ్ధిదారులకు జగనన్న ఇళ్ళపట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, జన్మభూమి కమిటీలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందిచారే తప్ప నిజమైన లబ్ధిదారులకు అందించలేదని వారు ఆరోపించారు. చంద్రబాబు హయాంలో టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అడ్డగోలుగా నిధులు మంజూరు చేసి వారి జోబులు నింపేవారని, ముఖ్యంగా నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా టీడీపీ నాయకులు కోట్లదిరూపాయిలు దోచుకున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అర్హత ఉంటే చాలని ఎలాంటి సంక్షేమ పథకమైన లబ్ధిదారుల ఇంటికే నేరుగా చేరుతుందని ఆయన తెలిపారు. టీడీపీ నాయకులు ఎన్ని దొంగ మాటలు చెప్పిన నమ్మరని, ఇక రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పంకు రాము, సింగుపురం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ఒక ప్రజా ఉద్యమంగా చేపట్టాలి : ప్రిన్సిపాల్ కృష్ణవేణి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వము సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత హై సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కళాశాలలో మరియు దేవాలయాలలో, బీచ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అందు భాగముగా మహిళ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కళాశాల ఆవరణలో స్వచ్ఛతి ఈ సేవ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జూనియర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో క్రమం తప్పకుండా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీని వలన పరిసరాలు పరిశుభ్రతతో పాటు చక్కని ఆహ్లాదకరంమైన వాతావరణం లో జీవనం సాగించడానికి అవకాశం ఉంటుందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా మలుస్తూ ముందుకు పోవడం వల్ల ఆరోగ్య భారత్ ఆవిష్కరణ సాధ్యపడతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ క్లబ్ కోఆర్డినేటర్ కె అప్పారావు, ఇంగ్లీష్ లెక్చరర్ హేమ సుందర్ రావు ఎకనామిక్స్ లెక్చరర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట టీడీపీ నేతలు గురువారం పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడును సిఐడి అరెస్ట్ చేయడంతో టీడీపీ శ్రేణులు తీవ్ర ఆవేదన చెందుతున్నాయి. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు బీన ఆనంద్, దూసి మధు, దున్న జోగారావు, తదితరులు కలిసి పట్టణంలో పెద్దపల్లివీధి, చిన్నపల్లివీధి, సీతారాంపేట, పొందరవీధి, ముత్యాలపేట, తదితర వీధుల్లో ఇంటింటికి వెళ్లి పరిస్థితులను వివరించారు. బాబు అరెస్ట్ అన్యాయమని, అక్రమమని వివరించారు.

ప్రభుత్వం దృష్టికి ఉప్పలాం పాఠశాల సమస్య

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం ఉప్పలాం గ్రామంలో 2015-16 సంవత్సరంలో మూసివేయబడ్డ ప్రాథమిక పాఠశాల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఉప్పలాం గ్రామాన్ని సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులతో ఈ సమస్యపై చర్చించారు. ఆ గ్రామానికి చెందిన ప్రాథమికపాఠశాల విద్యార్థులు పాఠశాల కోసం ప్రతిరోజు ఒకటిన్నర కిలోమీటర్లు నడిచి వెళ్లి రావడం ఇబ్బందికరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పాఠశాల పునఃప్రారంభానికి తప్పకుండా కృషి చేస్తానని శ్యాంప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు.

షిరిడి సాయి బాబాకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జాడుపూడి ఆర్.ఎస్(బెలగాం) గ్రామంలో గురువారం షిరిడి సాయి ఆలయంలో సాయిబాబాకు అర్చకులు సాయి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామున స్వామివారికి మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ,కాకడ హారతి,మధ్యాహ్న హారతి, సేజ్ హారతిలు, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమాలు చేపట్టారు. గొర్లెపాడు గ్రామానికి చెందిన త్రినాథ్ దంపతులు ఆర్థిక సహకారంతో అన్నదానము కార్యక్రమం చేపట్టారు. అనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పలాస : మండలంలోని అల్లుకోల గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు కోరారు. మండలంలోని అల్లుకోల గ్రామంలో గురువారం ఆయన సందర్శించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్యం పై ఆరా తీసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ దువ్వాడ వామాక్షి, దువ్వాడ రవికుమార్, డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

రెండో రోజు లోతుగెడ్డ పాదయాత్ర

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నుండి రాబోయే ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఆశిస్తున్న కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసువరప్రసాదరావు రెండో రోజు పాదయాత్రను కొనసాగించారు. మండలం పొన్నుట్టూరు నుండి బంకి తదితర గ్రామాలమీదుగా సాగిన లోతుగెడ్డ పాదయాత్ర సాయంకాలానికి పాతట్నం చేరుకుంది .పాదయాత్ర సాగిన గ్రామాల్లో పలువురు మహిళలు లోతుగెడ్డకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారం.లోకి రావడం జగనన్న మరో సారి సీఎం కావడం ఖాయమన్నారు. గ్రామాల్లో తన పాదయాత్రకు మంచి స్పందన వస్తుందని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ మీడియాకు తెలిపారు.

చంద్రబాబు అరెస్టుతో వైసీపీ వినాశనం

- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు
- బుడగట్లపాలెం తీరంలో గంగమ్మ తల్లికి పూజలు
- జల దీక్షను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో వైసీపీకి వినాశనం వస్తుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం సముద్రతీరంలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మత్స్యకారుల మహిళలతో కలిసి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధిలేని ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. అధికారం చేపట్టిన నాడే ప్రజా వేదికను కోల్చడంతో విధ్వంస పాలన ప్రారంభించారన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా తీవ్రంగా ఖండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని జలాగా వలే పట్టి పీడిస్తున్నారన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అరెస్టు చేస్తామన్న వైసీపీ నేతల ప్రకటనలు నిజమైతే ఆ పార్టీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం అన్నారు రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో మత్స్యకారులకు ఒరిగిందేమీ లేదన్నారు మత్స్యకారులను ఎస్టీలు జాబితాలో చేరుస్తామన్న సీఎం జగన్ హామీ గాలిలో కలిసిపోయింది అన్నారు కోర్టులు హార్బర్ల శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని వాటిని నిర్మించే సత్తా చంద్రబాబుకే ఉందని అన్నారు.

- జల దీక్షను అడ్డుకున్న పోలీసులు... బుడగట్లపాలెం సముద్రతీరంలో చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ జర దీక్షను చేపట్టేందుకు మత్స్యకారులు టిడిపి శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు జల దీక్షకు ఎలాంటి అనుమతులు లేవంటూ ఆంక్షలు విధించారు దీంతో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి

రామ్ మల్లిక నాయుడు తదితరులు మత్స్యకార మహిళలు చేపట్టిన గంగమ్మ పూజల్లో పాల్గొన్నారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని వేగంగా బయటకు రావాలని గంగమ్మ తల్లికి మరాతాలు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బెందు మల్లేశ్వరరావు ముప్పిడి సురేష్ లంక శ్యామ్ మాజీ జడ్పిటిసి గొర్లె లక్ష్మణరావు పార్టీ నేతలు గాలి వెంకట్ రెడ్డి రావులపల్లి రామకృష్ణ, బోర శ్రీనివాసరావు పైడి అన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఎచ్చెర్ల లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయం ఆవరణలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేపట్టిన సామూహిక దీక్షలు గురువారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి.

హిట్లర్‌ను తలపిస్తున్న ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తన శ్రమను ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం వ్యచ్చించిన నాయకున్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులతో వేధించడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిరాహార దీక్షలో 16వ రోజున నియోజకవర్గంలో యాదవ కుల సంఘానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు కాళ్ళ ధర్మారావు, బి.లోహిదాసు, మద్దు రవి, కె.వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, బంగారు కురయ్య, కోడ లక్ష్మి, సాలిన జగదీష్, కరగాన క్రిష్ణ, కోట రామారావు, దాసరి తాతారావు, కొరాయి ఉమాపతి, బదకల గణపతి, లొడగల కామేష్, సప్ప నవీన్, కీకరి డిల్లీరావు, బదకల నవీన్, కొండె నరసింహరావు, తదితరులు నల్ల బెలూన్లను పట్టుకుని ఎమ్మెల్యేతో కలిసి నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్టును ప్రపంచమంతా ఖండిస్తుందని, ఆయనపై పెట్టిన కేసులన్నీ తప్పుడు కేసులే అని, తమ నాయకుడు విడుదలయ్యేంత వరకూ పోరాటం సాగుతుందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ హిట్లర్‌ను తలపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠాన్ని ప్రజలు సిద్ధం చేసుకున్నారని ఆయన అన్నారు. దీక్షలు చేపట్టిన వారికి కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, పత్రి తవిటయ్య, రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, ఎన్.కోటి, పి.రాజు, ఎస్.వి. రమణ, బెందాళం రమేష్, సుభాష్ రౌళం, కొరాయి ధర్మ తదితరులు మద్దత్తుగా నిలిచారు.

జల జీవన్ మిషన్ పనుల నిధులు పెంచాలని కృష్ణచైతన్య విజ్ఞప్తి

విశాలాంధ్ర-జలుమూరు: వైసిపి యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య విజయవాడలో ఆర్.డబల్యు.ఎస్. ఇంజనీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జలజీవన్ మిషన్ పనులు అన్నీ ఒకే టెండరింగ్ విధానం వలన పనులు జాప్యం అవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జలుమూరు మండలంలో 14 పంచాయతీల్లో చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులకు నిధులు పెంచి పనులను విస్తరింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

బాస్కెట్ బాల్ సీనియర్ జిల్లా జట్లు ఎంపికలు పూర్తి

బాస్కెట్ బాల్ జిల్లా కోచ్ అర్జునరెడ్డి

విశాలాంధ్ర -శీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సీనియర్స్ మెన్ అండ్ విమెన్ జట్లను ప్రకటించారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్ క్రీడామైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షులు ఎం.ఎస్.ఆర్ కృష్ణమూర్తి హాజరయారు. ఆసంఘం సెక్రెటరీ, కోచ్ అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఈఎంపికలు జరిగాయి. ఇటీవల ఈపోటీలకు సంబంధించి ఎంపికలు జరిగిన మాట విదితమే, మెన్ 18 మంది, మహిళలు 18 మందిని ఎంపికచేసి, వారందరికీ 10 రోజులు కాంప్ నిర్వహించారు. గురువారం తుది జట్లు మెన్ 12 మంది, మహిళలు 12 మంది క్రీడాకారులను ప్రకటించారు. ఎంపికైన వాళ్లు ఈనెల 29 నుండి మార్టూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. కార్యక్రమంలో సెపక్ తక్ర జిల్లా శాఖ కోశాధికారి బి.వి.ఎస్. ఎన్. రాజు, మేనేజర్ బాబ్జి, సీనియర్ క్రీడాకారులు గణేష్, రవి, ప్రవీణ్, కొర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి శీతలీకరణ శవపేటిక

భగత్ సింగ్ ట్రస్ట్ ఔదార్యం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంటి బద్ర గ్రామం కేంద్రంగా సేవా కార్యక్రమాలు అందజేస్తున్న భగత్ సింగ్ ట్రస్ట్ కొత్తూరు, కొత్తూరు ప్రాంతీయ పరిసరాల ప్రజలకు శీతలీకరణ శవపేటికను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆసుపత్రిలోగానీ గ్రామాల్లోగానీ ఆకస్మిక మరణాలు సంభవించినప్పుడు సుదూర ప్రాంతాల్లో ఉన్న తన వారికోసం వేచి చూడవలసిన సమయంలో ఈ శీతలీకరణ శవపేటిక ఉపయోగపడుతుందని. భగత్‌సింగ్ ట్రస్ట్ నిర్వాహకులు మీడియాకు తెలిపారు. ఆవసరం ఉన్నవారు ట్రస్ట్ వారికి సంప్రదించాలని అన్నారు. ఉచితంగా అందజేస్తామని రవాణా ఖర్చులు భరిస్తే చాలని అన్నారు.

శాంతి మార్గానే ఆచరించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇస్లాం మత ప్రవక్త భగవత్ ధ్యానం ప్రధానంగా ప్రవచనాలు చేసారని, శాంతి మార్గంలో నడవాలని సూచించారని ఆ మత పెద్దలు గురువారం నాటి మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఉద్బోదించారు. ముస్లిం మతస్థులు అత్యంత పవిత్రంగా భావించే ప్రవక్త మహ్మద్ జన్మదినోత్సావాన్ని ఘనంగా జరుపు కున్నారు. క్రీ॥శ 571 సౌదీ అరేబియాలో మక్కా నగరంలో ప్రవక్త జన్మించారని, చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పయి తాత సంరక్షణలో పెరిగి మత స్థిరత్వానికి పాటు పడ్డారని, అతని అడుగుజాడల్లో ప్రతీ ముస్లిం నడుచుకోవాలని అన్నారు. కస్పావీధిలో జమాత్ సంఘం మసీదు నుండి లాలాపేట మసీదు వరకూ అల్లా నామ స్మరణ చేస్తూ ఉత్సాహంగా యాత్రను సాగించి ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్డీ అహ్మద్ ఆలీ, ఎం.డి ఫరీదుద్దీన్, జోహర్‌ఖాన్, అలీంఖాన్, షేక్ సర్ఫరాజ్, రఫీ, ఎమ్డీ జిలానీ, రబ్బాని, తాజ్, హెచ్.ఎం. అబ్దుల్లా, ఫరీద్‌ఖాన్, జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

మంగువారితోటలో గడప గడపకు కార్యక్రమం

విశాలాంధ్ర-అరసవల్లి: నగర్ కార్పొరేషన్, మంగువారితోట, 36, 37 వ డివిజన్ పరిధి సచివాలయం లో 133వ రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ప్రజలవద్దకు వెళ్లి, సంక్షేమ పథకాలు వస్తున్నాయా, వాలెంటీర్స్ సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు యొక్క వివరాలు తెలియజేస్తున్నారా అన్న వివరాలు ప్రజలను అడిగి తెలుసుకుంటూ, ప్రతి ఇంటికి అమలైన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో మమేకంగ కలిసి మాట్లాడి గత ప్రభుత్వముకు మరియు ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించి, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా, మధ్యవర్తి లేకుండా, లంచాలు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు వైసీపీ యువ నాయకులు రామ్‌మనోహర్ నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు

విశాలాంధ్ర -టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు అండర్ 14 విభాగం, 17 విభాగం శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి.వి. రమణ ఆధ్వర్యంలో గురువారం ఎంపికలు నిర్వహించారు. జిల్లా నలుమూల నుండి 125 స్కూల్స్ మరియు సుమారు ఐదు గేమ్స్ లో 650 మంది హాజరయ్యారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, నెట్ బాల్, రగ్బీ, రూప్ స్కిప్పింగ్ హాజరైన బాలి బాలికలు రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని ఇప్పటివరకు జరిగిన పోటీల్లో ఎంతమంది క్రీడాకారులు ఎప్పుడూ పాల్గొనలేదని ఈసారి పోటీలు హోరాహోరిగా జరిగాయన్నారు. ఈ పోటీలు హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు మీట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాడాన నారాయణరావు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులు సంగం ఉపాధ్యక్షులు వై. శేఖర్ బాబు, పి తిరుపతిరావు, జి. శ్రీనివాసరావు, ఎన్.రమేష్ కె. ప్రకాష్ ,రాజా, పి.వి రమణ, వై.వి.రమణ, సిహెచ్. వాసుదేవరావు, నాగరాజు, పావని, దివ్యవాణి, ఉష, కాపుల రఘునాథరావు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

విశాలాంధ్ర-జలుమూరు : మండలం కరకపలస పంచాయతీ అన్నపురం గ్రామానికి చెందిన నక్కిట్ల శీమయ్య (28) బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. శీమయ్యకు గతేడాది వివాహం కాగా చెడు వ్యసనాలకు బానిసై అప్పుల పాలయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం పురుగుల మందు తాగగా.. కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బి.లక్ష్మీనారాయణ తెలిపారు.

చర్చ్‌ను రక్షించుకుంటాం..

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోగల చిన్న బజార్ రోడ్డులో గల 100ఏళ్లు చరిత్ర కలిగిన తెలుగు బాప్టిస్ట్ చర్చి పాలక మండలిలోని కొందరు అవినీతికి పాల్పడు తున్నారని వారి నుంచి చర్చ్‌ను రక్షించుకుంటామని అధ్యక్షులు ఎం. ఆనంద రత్నకుమార్, జాయింట్ సెక్రటరీ జీవన్ రావులు తెలిపారు. గురువారం చర్చి సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలక మండలి ఎన్నిక జగరకుండా కొందరు అడ్డుకుంటున్నారని, ఖాళీగా ఉన్న సభ్యుల నిమామకాన్ని కొందరు ప్రతినిధులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. పాలక మండలి సమావేశం నిర్వహించకుండా కానుకలు ద్వారా వస్తున్న సొమ్మును సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఆదాయం వ్యయంలో ఆడిట్ లేకుండా సంఘానికి చెందాల్సిన దాన్ని పాలక వర్గంలోని ఒక సభ్యుని వ్యక్తిగత ఖాతాలో జమచేసుకుంటున్నారని ఆరోపించారు. పాలకవర్గం తీర్మానాలు లేకుండా నిధులు ఖర్చు చేస్తున్నారని చర్చిలోని అవకతవకలపై పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక మండలి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న వ్యక్తి మిగతా సభ్యులపై కేసులు పెడతానని బెదిరిస్తున్నాడని, నోటీసులు ఇవ్వకుండా పాస్టర్‌లను మార్చాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తే మహిళలు అని కూడా చూడకుండా దుర్భాషలాడుతూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రార్థన మందిరంలో పాస్టర్‌గా చేస్తున్న డాక్టర్ జాకబ్ అధికారి కాలపరిమితి పెంచుతున్నట్లు, నూతన కమిటీ ఏర్పాటు చేయడంతోపాటు మిగిలిన అంశాలపై జనరల్ బాడీ ఆమోదిస్తూ నిర్ణయించినట్లు తెలిపారు. చర్చిలో జరుగుతున్న అవకతవకలపై ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతామని వారు అన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు జి. ప్రసాదరావు, శేఖర్ మాస్టర్, అప్పారావు, సునీల్, ఆర్. సరోజ, వసంతకుమారి, తదితరులు ఉన్నారు.

విలీన పంచాయతీలలో రూ.10 కోట్లతో తారు రోడ్ల పనులు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నగరం సహా విలీన పంచాయతీలలో సుమారు రూ.10 కోట్ల నిధులతో తారు రోడ్లకు మరమ్మతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్ తెలిపారు. గురువారం ఉదయం ఆయన మున్సిపల్ అధికారులతో కలసి పాత్రుని వలస ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విలీన పంచాయతీలలో ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని లక్ష్యంతో తారు రోడ్లకు మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇటీవల 80 అడుగుల రహదారిలో కొత్తగా చేసిన తారు కోటింగ్ పనుల నాణ్యతను కూడా పరిశీలించినట్లు చెప్పారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని కుశాల పురం, తోటపాలెం రహదారి మరమ్మతు పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత యంత్రంగాన్ని ఆదేశించినట్లు చెప్పారు. పర్యటనలో కలెక్టర్ తో పాటు మున్సిపల్ డిఈ కె. రమణమూర్తి, మున్సిపల్ ఇంజనీర్ పివి. గంగాధర్, వార్డు ఏమైనిటీస్ సెక్రటరీలు తదితరులు ఉన్నారు.